క్లుప్తంగా

సన్మానం



రాయపర్తి : ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్‌ను శ్రీకృష్ణ యాదవ్ సంఘం సభ్యులు ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. తొలుత ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో విధులు నిర్వర్తించాలని, మండలంలో శాంతిభద్రతలు పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంట హన్మంతు, ఉపాధ్యక్షుడు కసరబోయిన శ్రీను, ప్రధాన కార్యదర్శి చందు సతీశ్, పెద్దగొల్ల రాజాలు, సార్‌గొల్ల ధర్మయ్య, కుమార్, నాయకులు బండి లింగయ్య, బక్కతట్ల సాయిలు, మద్రి వెంకటేశం, చందు మల్లయ్య, చిన్నాల ఉప్పలయ్య, కుంట ప్రభాకర్, వేల్పుల రాజు, చిన్నాల యాదగిరి, కత్తుల వెంకన్న, కసరబోయిన సాంబరాజు, బక్కతట్ల వెంకన్న, సుధాకర్, దండిగ యాకయ్య, కుంట రాజేశ్, నిమ్మల శేఖర్, సాయిలు, కసరబోయిన కుమార్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు సాయం



వర్ధన్నపేట : మండలంలోని కోనాపురంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం రూ.25 వేల సాయం అందజేశారు. తొలుత ఆయన విగ్రహ ఏర్పాటు పనులను సందర్శించి పరిశీలించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీకి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షించాడని తెలిపారు. విగ్రహ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డిని కమిటీ సభ్యులు సత్కరించారు.

శివారామపురంలో..



రాయపర్తి : మండలంలోని శివరామపురంలో తాళ్లపెల్లి వెంకటయ్య, చెడుపాక రాజు, చెడుపాక చరణ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికకసాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహనాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, లేతాకుల రంగారెడ్డి, పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, తాళ్లపెల్లి సంతోశ్ గౌడ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి, పరుపాటి రవీందర్‌రెడ్డి, గారె నర్సయ్య, ఐత రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..



సంగెం : మండలంలోని కుంటపల్లికి చెందిన రాగిరి రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడి పదో తరగతి క్లాస్‌మేట్స్ రూ.17 వేల సాయం అందజేశారు. తొలుత రాజేందర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజేందర్ భార్యను, పిల్లలను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాజేందర్ స్నేహితులు కక్కెర్ల సతీశ్, ఆగపాటి రామకృష్ణ, చిర్ర నరేశ్, రాజ్‌కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు..



గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన మేకల మాణిక్యం, చినగారి లచ్చమ్మ, మేకల నర్సమ్మ, తాటికొండ బ్రహ్మచారి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, ప్రముఖ సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. ఆయన పంపించిన నగదును బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి, వీరగోని రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు దొడు బాబు, కోల కుమారస్వామి, తదితరులు అందజేశారు.

నేడు రైతు వేదికల్లో ముఖ్యమంత్రి ప్రసంగం

దుగ్గొండి : నేడు దుగ్గొండి, మల్లంపల్లి రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పర్చువల్‌గా ప్రారంభిస్తారని ఏఓ మాధవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభం అనంతరం వానాకాలం రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేయడంపై సీఎం ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల రైతులు హాజరు కావాలని కోరారు.

కంకర రోడ్లతో కష్టాలు

- రెండేళ్లుగా వేధిస్తున్న సమస్య
- అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యం

దుగ్గొండి : గత ప్రభుత్వ హయాంలో రోడ్లు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్లు పనులు దక్కించుకుని మొదలు పెట్టారు. అనంతరం ప్రభుత్వం మారగా కాంట్రాక్టర్లు పనులు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో కంకర రోడ్లపై మండల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్లుగా ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేస్తుండడంతో సమస్య పరిష్కారం కావడం లేదంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని వెంకటాపురం నుంచి మహ్మదాపురం మీదుగా రాజేశ్వర్‌రావుపల్లి వరకు, గోపాలపురం నుంచి గొల్లపల్లి వరకు, రేకంపల్లి నుంచి తిమ్మంపేట వరకు, చలపర్తి మార్కెటింగ్ శాఖ గోదాముల నుంచి తిమ్మంపేట–లక్నెపల్లి ప్రధాన రహదారి వరకు రోడ్ల నిర్మాణానికి 2023లో నాటి ప్రభుత్వం ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద రూ.9 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. అనంతరం టెండరు ప్రక్రియ ముగిసి కాంట్రాక్టర్లు పనులు మొదలుపెట్టారు. ఫార్మేషన్ పూర్తి చేసి కంకర వేశారు. అనంతరం ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టర్లు బిల్లుల విడుదలపై నమ్మకం లేక పనులు నిలిపేశారు. నాటి నుంచి రోడ్లపై గుంతల్లో, కంకర మీద ప్రయాణం కష్టంగా మారింది. కంకరపై రాకపోకలతో బండ్లకు రైతులు కట్టే ఎద్దులు బెంబేలెత్తుతున్నాయి. సదరు ఎడ్ల గిట్టలకు కంకర రాళ్లు కోసుకపోయి పుండ్లు పడి పురుగులు చేరి పశువులు అవస్థలు పడుతున్నాన్న దుస్థితి నెలకొంది. సైకిళ్లపై, ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించలేని పరిస్థితి చోటు చేసుకుంది. ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



కంకర తేలిన వెంకటాపురం-మహ్మదాపురం-రాజేశ్వర్‌రావుపల్లి రోడ్డు

ప్రయాణించాలంటే భయం వేస్తోంది



వెంకటాపురం నుంచి మహ్మదాపురం వరకున్న కంకర రోడ్డుపై ప్రయాణించాలంటే భయమేస్తోంది. నడిచి వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉంది. చిన్నారులు, వృద్ధులు కాళ్ల నొప్పులతో సతమతమవుతున్నారు. కంకర పోసి వదిలేసి రెండేళ్లవుతోంది. అయినా పనులు చేపట్టడం లేదు. రైతులు, గ్రామస్తులు ఏ పని ఉన్నా రోడ్ల పైకి రాక తప్పదు. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదు.

– గోర్కటి రాజ్‌కుమార్, రైతు, వెంకటాపురం

వ్యవసాయం చేసుకోలేకపోతున్నాం



గ్రామంలోని మార్కెటింగ్ శాఖ గోదాముల నుంచి లక్నెపల్లి–తిమ్మంపేట ప్రధాన రహదారి వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టి కంకర పోశారు. ప్రభుత్వం మారడంతో రోలింగ్ కూడా చేయకుండా వదిలేశారు. దీంతో వ్యవసాయ, ఇతర పనులకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. కూలీలు కూడా రావడం లేదు. ద్విచక్ర వాహనాలు, సైకిళ్ల మీద ప్రయాణం కూడా కష్టతరంగా మారింది. అధికారులు సమస్య పరిష్కరించడంలో చొరవ తీసుకోవాలి.

– జన్ను చిన్నబాబు, రైతు, చలపర్తి

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నర్సంపేట : తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

నర్సంపేట : పట్టణంలోని ప్రభుత్వ జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో 1966–71 విద్యాసంవత్సరాల్లో చదువుకున్న విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. సుమారు 55 ఏళ్ల తర్వాత కలుసుకుని చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులైన కూచన భద్రయ్య, కుసుమ భద్రయ్యలను ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎర్ర జగన్‌మోహన్ రెడ్డి, గోపు జైపాల్‌రెడ్డి, బండి యాదగిరి, నాడెం సాంబయ్య, జమీల్, దోమకుంట్ల ప్రకాశ్, కందుకూరి సాంబయ్య, నాగేశ్వరచారి, రామస్వామి, అంబటి రాజీరు, కూచన జనార్దన్, రెహ్మాన్, కొమురయ్య, సంజీవరెడ్డి, మోతె రంగారెడ్డి, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : కొత్తగూడ మండలంలోని సాధిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1996–97 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు మండలంలోని పాకాలలో ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. సుమారు 28 ఏళ్ల తర్వాత అందరూ కలుసుకుని ఆనందంలో మునిగి తేలారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు విఠోబా, సతీశ్, వేణుగోపాల్, జగన్‌మోహన్‌రెడ్డి, సోమన్న, సారయ్య, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



పాకాలలో..

'ఎమ్మెల్సీ కవితది కపట ప్రేమ'

వర్ధన్నపేట : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ స్వార్థంతోనే విద్యార్థులపై కపట ప్రేమ ఒలకబోస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యార్థులను ఏనాడూ పట్టించుకున్న దాఖలాల్లేవని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులను ఉసిగొల్పి పలువురి ఆత్మహత్యలకు కారకులయ్యారని, పలువురిని కేసుల పాల్జేశారని ధ్వజమెత్తారు. ఉద్యమాల్లో కేసుల పాలైన వారిని అధికారంలోకి వచ్చాక ఆదుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. మళ్లీ విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

పరామర్శ



గీసుకొండ : మండలంలోని శాయంపేట హవేలిలో దాడి కొమురయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. తొలుత కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముంత రాజయ్య, బోడకుంట్ల ప్రకాశ్, కోట ప్రమోద్, కొంగర చంద్రమౌళి, దాడి రాజు, కొమ్ము కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం నాయకుడికి..

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం నాయకుడు ముత్యాల గోవర్ధన్‌ను అతడి తండ్రి ముత్యాల సాంబయ్య ఇటీవల మృతి చెందిన క్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ద్యాగల శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. తొలుత సాంబయ్య చిత్రపటానికి శ్రీనివాస్, నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నూనె రంజిత్‌కుమార్, మారపాక రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ తెలిపారు. మండలంలోని అక్కల్‌చెడలో లబ్ధిదారులకు ఆదివారం ఆయన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు ప్రొసీడింగ్ అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల హామీల అమలుకు పాటుపడుతోందని చెప్పారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్‌తోనే పేదల సొంతింటి కళ సాకారమవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేశ్, మాజీ ఉపసర్పంచ్ భానోతు వీరన్న నాయక్, బోనగిరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్స్ అందజేస్తున్న గోపాల్‌నాయక్

జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- డీఎన్ఎస్ఎస్ అధ్యక్షుడు కుమారస్వామి

వర్ధన్నపేట : జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎన్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతి ఇస్తే విద్యార్థులకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, అవసరమైన చోట్ల కొత్తగా యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా మిథున్, కార్యదర్శి కంజర్ల సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మారుమూల యాకూబ్, పట్టణ అధ్యక్షుడు మునిగాల అరుణ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి బరిగల బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

నివాళి



నర్సంపేట : ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత దొడ్డ మోహన్‌రావు శనివారం హైదరాబాద్‌లో మృతి చెందగా ఆయన మృతదేహానికి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద మోహన్‌రావు చిత్రపటానికి బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్ఎస్ నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, బండి రమేశ్, మండల శ్రీనివాస్, పాషా, పెండెం వెంకటేశ్వర్లు, గందె చంద్రమౌళి, పుల్లూరి స్వామి గౌడ్, పెండ్యాల యాదగిరి అప్పాల సుదర్శన్, చుక్క అనిల్, బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, ఐలోని శ్రీను, గిరగాని సాంబయ్య, కళాధర్‌రావు, బగ్గి రాజు, తాబేటి శంకర్, నల్ల రవీందర్ తదితరులు నివాళులర్పించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములవ్వండి



ఆత్మకూరు : శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని సీఐ సంతోష్ అన్నారు. మండలంలోని గుడెప్పాడ్‌లో ఆదివారం రాత్రి వివిధ కుల సంఘాల నాయకులు, వ్యాపారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరారు. దీనికి గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు. గ్రామంలో అందరు కలిసి కట్టుగా ఉంటూ అభివృద్ధి సాధించాలని కోరారు.

ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

ఐనవోలు : జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ బొక్కల నారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆవిర్భావ వేడుకలకు అన్ని గ్రామాల నుంచి తరలిరావాలని కోరారు. తొలుత నాయకులు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటు, జెండా గద్దెల నిర్మాణం పూర్తి చేయడం తదితర అంశాలపై చర్చించారు. మండలంలోని గ్రామాలకు మండల ప్రధాన నాయకులు పని విభజన చేసుకున్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సింగారపు స్వామి, నాయకులు బరిగెల ఏలియా, కట్కూరి రమేష్, చంద్రమౌళి, బాబు, అనిల్, కరుణాకర్, విష్ణు, ఆర్య, మల్లేశం, బన్ని, రాకేష్, అభిషేక్,తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు



మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ రాజు, తదితరులు

ఆత్మకూరు : మండల కేంద్రంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి ఆదివారం ముగ్గు పోసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెల్దె వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, పార్టీ నాయకులు వడ్డెపెల్లి వేణు, ప్రసాద్, రంపాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్ల మార్పు

నర్సంపేట : టీజీ ఎన్పీడీసీఎల్ నర్సంపేట డివిజన్ పరిధిలో విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారాయి. గతంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ నంబర్ల స్థానంలో తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యం ఎయిర్‌టెల్ ఫోన్ నంబర్లు కేటాయించింది.

ఎన్పీడీసీఎల్ నర్సంపేట సర్కిల్

అధికారి హోదా	ఫోన్ నంబర్	అధికారి హోదా	ఫోన్ నంబర్
నర్సంపేట డీఈ	87124 84872	నెక్కొండ ఏఈ	87124 84917
నర్సంపేట ఏఏఓ/ఈఆర్ఓ	87124 84870	చెన్నారావుపేట ఏఈ	87124 84903
నర్సంపేట టౌన్ ఏడీఈ	871248 4871	అలంకానిపేట ఏఈ/ఓపీ	87124 84928
నర్సంపేట టౌన్ ఏఈ	8712484862	దుగ్గొండి సబ్‌స్టేషన్	87124 84840
దుగ్గొండి ఏఈ	8712484839	కేశవాపురం సబ్‌స్టేషన్	87124 88488
దుగ్గొండి ఏఈ/ఓపీ	8712484841	గిర్నిబావి ఏఈ	87124 84841
నల్లబెల్లి ఏఈ	8712484853	ఆడవి రంగాపురం	
నర్సంపేట రూరల్ ఏడీఈ	87124 84896	సబ్‌స్టేషన్	87124 84842
ఖానాపురం ఏఈ	87124 84884	తిమ్మంపేట సబ్‌స్టేషన్	87124 84843
నెక్కొండ ఏడీఈ	87124 84930	రేకంపల్లి సబ్‌స్టేషన్	87124 84844

వృద్ధుల సంక్షేమం సామాజిక బాధ్యత



నర్సంపేటలో ర్యాలీలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

- అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి

నర్సంపేట : వయోవృద్ధుల సంక్షేమాన్ని సామాజిక బాధ్యతగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లా మనోహర్‌రెడ్డి అభివర్ణించారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడారు. వృద్ధుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసోసియేషన్ ముందుకు సాగుతోందని చెప్పారు. పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలో వృద్ధుల కోసం ప్రత్యేక వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండవ వెంకట రామారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం బాధ్యులు కోడం ఈశ్వరమూర్తి, గండి లింగయ్య గౌడ్, అంబటి సత్యనారాయణ, రాజు, ఒంటేరు మల్లయ్య, వడ్లకొండ సాంబయ్య, కోదాటి వీరస్వామి, రామగోని సుధాకర్, భూపాల్‌రెడ్డి, పుల్లూరి స్వామి, బొట్ల కేదారి, దార్ల సారయ్య, సత్యనారాయణ, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో..

చెన్నారావుపేటలో..

వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చెన్నారావుపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేశ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పిల్లలు విస్మరించొద్దని కోరారు. వృద్ధులకు సేవలు అందించడంలో ముందుంటామని చెప్పారు. వృద్ధులను ఎవరు ఇబ్బందులకు గురి చేసినా చర్యలు తప్పవన్నారు. వృద్ధులకు పోలీసు శాఖ ఎళ్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రవి, ములుక సాంబయ్య, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, నాయకులు జున్నూతుల రాంరెడ్డి, కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో విజయం సాధించాలి

- క్లస్టర్ కోఆర్డినేటర్లు సోమన్న, సురేందర్‌రెడ్డి

రాయపర్తి : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు జయకేతనం ఎగరేయాలని ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్లు పెద్దగాని సోమన్న గౌడ్, జినుగ సురేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని కొత్తూరు, రాయపర్తిలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రజలను విస్మరించిన విషయాన్ని కూడా వివరించాలని సూచించారు. అన్ని గ్రామాల్లోనూ ప్రజలతో మమేకమౌతూ సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి కల్యాణ్, నాయకులు రాజేంద్రప్రసాద్, ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెరుకూరి నాగేశ్వర్‌రావు, ఎల్లారెడ్డి, మూనావత్ రవి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సోమన్న

ఉత్తమ ఫలితాలతో స్ఫూర్తినివ్వండి



విద్యార్థులను సన్మానిస్తున్న వెంకటేశ్వర్‌రావు, తదితరులు

- ప్రముఖ వ్యాపారవేత్త వెంకటేశ్వర్‌రావు

సంగెం : విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఇతరులకు స్ఫూర్తినివ్వాలని ప్రముఖ వ్యాపారవేత్త రావిపాటి వెంకటేశ్వర్‌రావు, సామాజికవేత్త పులి రాజశేఖర్ కోరారు. మండలంలోని పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 150 మంది విద్యార్థులను మార్గం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆదివారం మెమెంటో, పూలబొకే అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు, రాజశేఖర్ మాట్లాడారు. విద్యార్థులు చదువుల్లో రాణించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదిగి సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. తల్లిదండ్రుల, మండల కీర్తిప్రతిష్ఠలు ఇనుమడింపజేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కళావతి, ఎస్సై నరేశ్, కేయూ ప్రొఫెసర్ వాసం శ్రీనివాస్, తహసీల్దార్ తోట రవీందర్, సైకాలజిస్ట్ సురేశ్, వివిధ రంగాల ప్రముఖులు నరహరి, లింగమూర్తి, కోటేశ్వర్, శ్రీనివాస్, రాజు, మధు, రమేశ్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.